PRGI Reg No. TGTEL/25/A0555
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

తెలంగాణ | సంపుటి : 01 | సంచిక :195 | పేజీలు : 8 | వెల రూ.5 | గురువారం 06.08.2026

ఎడిటర్ : చెరుకు ఉపేందర్
Published From Rangareddy
Circulated by All Districts of Telangana and Andhra Pradesh








## కర్నాటక కేబినెట్ సెగలు..

# రేవంత్.. అలర్ట్!

## పునర్వ్యవస్థీకరణపై సమాలోచనలు

పొరుగు రాష్ట్రమైన కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు, ఆ తదుపరి మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ ప్రక్రియ కాంగ్రెస్ హైకమాండ్‌కు మాత్రమే కాకుండా, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కూడా ఒక కీలకమైన పాఠాన్ని నేర్పుతోంది. ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ బాధ్యతలు స్వీకరించిన అనంతరం చేపట్టిన కేబినెట్ విస్తరణలో కొత్తవారికి, యంగ్ లీడర్లకు అవకాశం కల్పిస్తూ 19 మందిని మంత్రివర్గంలోకి తీసుకున్నప్పటికీ.. బెర్తులు దక్కని సీనియర్ ఎమ్మెల్యేలు రాజీనామాబాట పట్టడం కర్ణాటక కాంగ్రెస్‌లో తీవ్ర అలజడి సృష్టించింది. సీనియర్లు, మాజీ మంత్రులు బహిరంగంగా అసంతృప్తి వెళ్లగక్కడమే కాక, ఎమ్మెల్యే పదవులకూ వీడ్కోలు పలికే వరకు పరిస్థితి దాటిపోవడంతో.. వారిని చల్లార్చేందుకు నామినేటెడ్ పోస్టులు, కార్పొరేషన్ ఛైర్మన్ గిరీలతో సర్దుబాటు చేసేందుకు అధిష్టానం తీవ్ర కసరత్తు చేయాల్సి వస్తోంది. కాగా, కర్ణాటక పరిణామాలను అత్యంత సమీపంగా పరిశీలించిన తర్వాత, తెలంగాణలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న కేబినెట్ విస్తరణ , రేవంత్ రెడ్డి జెన్‌జీ ఆశయాలకు అనుగుణంగా చేయాలనుకుంటున్న మార్పులపై అధిష్టానం ఆలోచనా విధానం పూర్తిగా మారింది.

**అమరావతి,ప్రభాత సూర్యుడు**




- అప్రమత్తం చేసిన హైకమాండ్
- కన్నడ కేబినెట్ విస్తరణలో కొత్తవారికి చాన్స్
- బెర్తులు దక్కలేదని సీనియర్ల అలకలు
- వరుసగా రాజీనామాలు.. పార్టీలో ఆందోళన
- తెలంగాణ ఆ పరిస్థితి తలెత్తకుండా ముందస్తు వ్యూహం
- పదవులు దక్కని వారికి నామినేటెడ్ ఆశ
- జిల్లా అధ్యక్ష పదవితోపాటు మరిన్ని ఊరడింపులు
- అవకాశం ఉంటే ప్రభుత్వ సలహాదారుగా తీసుకునే చాన్స్
- సమగ్ర ప్యాకేజీతో కేబినెట్ విస్తరణకు రేవంత్‌రెడ్డి సన్నాహాలు

తెలంగాణలో ప్రస్తుతం కేబినెట్‌లో ఖాళీగా ఉన్న బెర్తుల భర్తీతో పాటు, కొందరు మంత్రుల శాఖల మార్పు లేదా కుదింపుపై ప్రచారం జరుగుతున్న తరుణంలో.. కర్ణాటక తరహా అసమ్మతి సెగలు హైదరాబాద్‌లో రగులుకోకుండా ఉండేందుకు ముందుజాగ్రత్త చర్యలు అవసరమని రేవంత్ రెడ్డి గ్రహించారని ప్రచారం జరుగుతోంది. తెలంగాణ కాంగ్రెస్‌లోనూ సీనియర్లు, సీనియర్ రీజినల్ లీడర్లు కేబినెట్ బెర్తుల కోసం తీవ్రస్థాయిలో పోటీపడుతున్నారు. రెడ్డి, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సామాజిక వర్గాల నుంచి అనేకమంది ఆశావహులు ఢిల్లీ స్థాయిలో లాబీయింగ్ ముమ్మరం చేశారు. రేవంత్ రెడ్డి తన నిర్ణయాల్లో యువ ఎమ్మెల్యేలకు ప్రాధాన్యం ఇవ్వాలని భావిస్తున్నప్పటికీ, దశాబ్దాలుగా పార్టీని నమ్ముకున్న సీనియర్లను పూర్తిగా పక్కనబెడితే కర్ణాటకలో మాదిరిగానే ఎమ్మెల్యేల తిరుగుబాటు లేదా సహాయ నిరాకరణ పెరిగే ప్రమాదం ఉందన్న అభిప్రాయం బలంగా వినిపిస్తోంది.

### ఆశావహుల కోసం ప్రత్యేక వ్యూహం..

ఈ క్రమంలోనే సీఎం రేవంత్ రెడ్డి అండ్ టీమ్ సామాజిక సమతుల్యత ప్లస్ కాంపెన్సేషన్ ప్యాకేజీ వ్యూహాన్ని తెరపైకి తెస్తున్నారు. కేవలం కేబినెట్ బెర్తులు ఇవ్వడమే కాకుండా, పదవులు రాని ముఖ్య నేతలకు ముందే స్పష్టత ఇచ్చి, వారికి పవర్ ఫుల్ నామినేటెడ్ కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు, జిల్లా ఇన్‌చార్జి బాధ్యతలు, లేదా ప్రభుత్వ సలహాదారు పాత్రలను ఆఫర్ చేయడం ద్వారా ముందస్తుగానే అసంతృప్తికి చెక్ పెట్టాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. సర్దుబాటు ప్రక్రియ కేబినెట్ విస్తరణకు ముందే పూర్తయితే, ప్రమాణ స్వీకారం రోజున డ్రామాలు జరగకుండా నివారించవచ్చనేది ప్లాన్. అంతేకాకుండా, సామాజిక సమీకరణల పరంగా ఉమ్మడి జిల్లాల ప్రాతినిధ్యాన్ని దెబ్బతీయకుండా జాగ్రత్త పడుతున్నారు. ఉదాహరణకు ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, రంగారెడ్డి జిల్లాల మధ్య కాంబినేషన్ దెబ్బతింటే అది ప్రభుత్వ స్థిరత్వంపై ప్రభావం చూపుతుంది.



### జాగ్రత్తలు తీసుకోవాల్సిందే..

కర్ణాటకలో డీకే శివకుమార్ ఓపిక పడితే అవకాశాలు వస్తాయని సరిచెప్పాల్సి వచ్చిన పరిస్థితిని తెలంగాణలో రాకుండా చూడాలంటే.. విస్తరణ రోజునే ఎవరికి ఏ పదవి లభిస్తుందో స్పష్టమైన రోడ్‌మ్యాప్ ప్రకటించడం ఒక్కటే సరైన మార్గమని ఏఐసీసీ భావిస్తోంది. కర్ణాటక కేబినెట్ విస్తరణ గందరగోళం తెలంగాణ కాంగ్రెస్ పాలనకు ఒక ముందస్తు హెచ్చరికలా పనిచేసింది. కేవలం కొత్తవారికి అవకాశాలు ఇవ్వడం మాత్రమే కాకుండా, పార్టీ పాతకాపులను గౌరవిస్తూ, రాజీనామాల వేడి తగ్గించే సమగ్ర ప్యాకేజీతోనే రేవంత్ రెడి తన కేబినెట్ విస్తరణను పూర్తి చేసే దిశగా అడుగులు వేస్తున్నారు

## 22ఏ భూముల పేరిట అర్హులకు అన్యాయం జరగదు

### కలెక్టర్లకు మంత్రి పొంగులేటి కీలక ఆదేశాలు



హైదరాబాద్, ప్రభాత సూర్యుడురాష్ట్రంలో 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూముల విషయంలో ఏ పేదవాడికీ, ఏ నిజమైన భూ హక్కుదారుడికీ అన్యాయం జరగకుండా చూడటమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. అర్హులైన వారి హక్కులను కాపాడటం, అదే సమయంలో ప్రభుత్వ భూములను రక్షించడం అనే రెండు లక్ష్యాలతో ప్రభుత్వం పని చేస్తోందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్దేశపూర్వకంగా ఒక్క సెంటు భూమిని కూడా 22ఏ నిషేధిత జాబితాలో చేర్చలేదని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలను ఇబ్బందులకు గురిచేయాలనే ఉద్దేశం ఈ ప్రభుత్వానికి ఎన్నడూ లేదని, వివాదాలు లేని ప్రైవేట్ భూము లను నిషేధిత జాబితాలో చేర్చిందన్న ప్రచారం పూర్తిగా అవాస్త వమన్నారు.బుధవారం సచివాలయంలో క్యూర్ పరిధిలోని 22ఏ నిషేధిత భూములకు సంబంధించి వివిధ మాధ్యమాల్లో వచ్చిన కథనాలు, ప్రజల ఫిర్యాదులు, హైకోర్టు ఆదేశాలు, ప్రభుత్వ విధానాలపై మంత్రి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఈ సమావేశం క్యూర్ పరిధి జిల్లాలకు సంబంధించినదైనా, ఇందులో ఇచ్చిన ఆదేశాలు రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ అధికారులు తప్పనిసరిగా అమలు చేయాలని స్పష్టం చేశారు.

## ఇంటర్ కాలేజీలకు ఫైర్ ఎన్‌వోసి తప్పనిసరి

### ఇంటర్ బోర్డు సెక్రటరీ అభినవ్



హైదరాబాద్,ప్రభాత సూర్యుడు: ఇంటర్మీడియట్ కాలేజీలకు ఫైర్ చీూజ కంపల్సరీ చేశామని ఇంటర్మీడియట్ బోర్డు సెక్రటరీ అభిలాష అభినవ్ తెలిపారు. ఇంటర్మీడియట్ బోర్డుకు వచ్చిన కొన్ని ఫైర్ చీూజలను హైడ్రాతో సంప్రదించి పరిశీలించగా, కొన్ని సర్టిఫికెట్లు బోగస్‌గా ఉన్నట్లు గుర్తించామన్నారు. హైడ్రాకు వచ్చిన దరఖాస్తుల వివరాలు ఇంటర్మీడియట్ బోర్డుకు అందడంతో నకిలీ సర్టిఫికెట్ల వ్యవహారం వెలుగులోకి వచ్చిందని ఆమె చెప్పారు. ప్రస్తుతం ఫేక్ ఎన్‌వోసిల వ్యవహారంపై విచారణ కొనసాగుతోందని, విచారణ పూర్తయిన తర్వాత ఎన్ని నకిలీ సర్టిఫికెట్లు సమర్పించారనే విషయం స్పష్టమవుతుందని తెలిపారు.



# 2026 ఆగస్టు 4, 5 తేదీల్లో రెండో బ్రిక్స్ అవినీతి నిరోధక కార్యబృంద సమావేశం

హైదరాబాద్ ఆగస్టు 5ప్రభాత సూర్యుడు బ్రిక్స్ అవినీతి నిరోధక కార్యబృందం రెండో సమావేశం, ఆస్తుల పునరుద్ధరణపై బ్రిక్స్ నిపుణుల నెట్‌వర్క్ రెండో సమావేశాలు కేంద్ర సిబ్బంది, శిక్షణ (డీవోపీటీ) శాఖ ఆధ్వర్యంలో తెలంగాణలోని హైదరాబాద్‌లో విజయవంతంగా ముగిశాయి. బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలను భారత్ నిర్వహిస్తున్న ఈ సమయంలో.. 2026 ఆగస్టు 4, 5 తేదీల్లో ఈ సమావేశాలను నిర్వహించారు.భారత్ అధ్యక్షతన నిర్వహిస్తున్న బ్రిక్స్ సమావేశాల ఇతివృత్తమైన.. 'పటిష్టత, ఆవిష్కరణ, సహకారం, సుస్థిరతల కోసం నిర్మాణం' లక్ష్యానికి అనుగుణంగా ఈ సమావేశాలను నిర్వహించారు. అన్ని బ్రిక్స్ సభ్య దేశాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రతినిధులు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఉన్నతస్థాయి విధాన రూపకర్తలు, నిపుణులు, కార్యకర్తలతోపాటు.. అవినీతి నిరోధక, ఆర్థిక నిఘా, చట్టాల అమలు సంస్థల ప్రతినిధులు హాజరై వివిధ అవినీతి నిరోధక అంశాలపై అభిప్రాయాలను పంచుకున్నారు.సిబ్బంది, శిక్షణ విభాగం కార్యదర్శి శ్రీమతి రచనా షా ఈ సమావేశాన్ని ప్రారంభించి ప్రతినిధులకు స్వాగతం పలికారు. అవినీతిని ఎంతమాత్రం సహించని భారత విధానాన్ని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. సుపరిపాలన, సుస్థిరాభివృద్ధి, ప్రజా విశ్వాసాలకు.. నైతికత, సమగ్రతలే అత్యంత కీలకమని ఆమె స్పష్టం చేశారు. బలమైన సంస్థలు, సాంకేతికత




ప్రాతిపదికగా పాలన, పారదర్శకత, జవాబుదారీతనం, నిరంతర అంతర్జాతీయ సహకార ఆవశ్యకతను ప్రముఖంగా ప్రస్తావించారు.బ్రిక్స్ అవినీతి నిరోధక కార్యబృందం సాధారణ అవగాహనను పెంచుకునే వేదికగానే కాకుండా.. ఆచరణాత్మక చర్యలకు శ్రీకారం చుట్టే దిశగా వేగంగా పరివర్తన చెందుతోందని కార్యదర్శి వ్యాఖ్యానించారు. ప్రభావవంతమైన అంతర్జాతీయ సహకారం సాధ్యపడాలంటే.. సకాలంలో సమాచార మార్పిడి, సంబంధిత అధికారిక సంస్థల మధ్య సత్వర సమన్వయం అవసరమని ఆమె పేర్కొన్నారు. అలాగే అధికారిక పరస్పర చట్టపరమైన సాయం, నేరగాళ్ల అప్పగింత విధానాలకు తోడుగా.. క్షేత్రస్థాయి నిపుణుల మధ్య నమ్మకమైన సమాచార వినిమయ వ్యవస్థలూ అత్యంత కీలకమైనవన్నారు.అవినీతికి పాల్పడి దేశం దాటి పరారైన నేరగాళ్లను పట్టుకోవడంలో అంతర్జాతీయ సహకారాన్ని పెంపొందించుకోవడం, నేరస్తుల అప్పగింత ప్రక్రియకు తోడ్పడడం లక్ష్యంగా.. బ్రిక్స్ దేశాల కోసం చట్టాలను అమలు చేసే నిపుణులతో అనుసంధానం కోసం అధ్యక్ష స్థానంలో భారత్ కీలక ప్రతిపాదన చేసింది. దానికి సభ్య దేశాల నుంచి విశేష మద్దతు లభించింది. ఈ ప్రతిపాదిత నెట్‌వర్క్ లక్ష్యాలు, పరిధి, కార్యాచరణ విధానాలపై సభ్య దేశాలు నిర్మాణాత్మకంగా చర్చించి, సూత్రప్రాయంగా అంగీకారం తెలిపాయి. క్షేత్రస్థాయి నిపుణుల కోసం ఒక ప్రత్యేక వేదికను ఏర్పాటు చేసేందుకు చర్చలను కొనసాగించాలని నిర్ణయించాయి. ఈ కార్యక్రమంతో అనధికారిక సహకారం పెరగడంతోపాటు.. పరారీలో ఉన్న నేరగాళ్లను గుర్తించడం సులభతరమవుతుందని, అధికారికంగా నేరస్తుల అప్పగింత కోసం ప్రస్తుతమున్న యంత్రాంగానికి ఇది ఎంతగానో తోడ్పడుతుందని భావిస్తున్నారు.అవినీతికి పాల్పడి పరారైన నేరగాళ్లను గుర్తించడానికి, వారి అప్పగింతకు తోడ్పడటానికి ఉద్దేశించిన అనధికారిక సహకారంపై బ్రిక్స్ సమాచార నిధి (రిపాజిటరీ)ని కూడా సభ్య దేశాలు స్వాగతించాయి. వివిధ దేశాల అమలు విధానాలు, అందుబాటులో ఉన్న అనధికారిక సహకార మార్గాల సమాచారాన్ని ఒకే చోటికి చేర్చే ఒక ఆచరణాత్మక, నిపుణుల ప్రాతిపదికన నడిచే ఆధారంగా ఇది ఉపయోగపడుతుంది.

# సర్ ప్రక్రియ వేగవంతం చేయాలి

**– ఆగస్టు 10లోగా ఎలిమినేషన్ ఫారాల పరిశీలన పూర్తి చేయాలి**
**– డిప్యూటీ కమిషనర్ బైరి సత్యనారాయణ రెడ్డి**



ప్రభాత సూర్యుడు -- ఆదిభట్ల ఆదిభట్ల సర్కిల్ పరిధిలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ( స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ – సర్) కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని డిప్యూటీ కమిషనర్ బైరి సత్యనారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం రాగన్నగూడ డిసి కార్యాలయంలో బీఎల్‌వోలు, బీఎల్‌వో సూపర్వైజర్లు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల బీఎల్‌ఏలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ.. మరణించిన ఓటర్లు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు మారిన వారు, డూప్లికేట్ నమోదులు వంటి ఎలిమినేషన్ ఫారాలను క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో పరిశీలించి ఆగస్టు 10వ తేదీలోపు ప్రక్రియ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రతి దరఖాస్తును ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా పరిశీలించి, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఓటరు జాబితా ఖచ్చితత్వం కోసం క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తంగా పనిచేయాలని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. అలాగే సర్ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలంటే బీఎల్‌వోలు, బీఎల్‌వో సూపర్వైజర్లు, అన్ని రాజకీయ పార్టీల బీఎల్‌ఏలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్లు బీఎన్‌కే రమేష్, ఎస్. శ్రీనివాసులు, బీఎల్‌వో సూపర్వైజర్లు, బీఎల్‌వోలు, వివిధ రాజకీయ పార్టీల బీఎల్‌ఏలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కుటుంబాన్ని పరామర్శించిన మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి

ప్రభాత సూర్యుడు -- ఇబ్రహీంపట్నంఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య మాతృమూర్తి ఏర్పుల పోచమ్మ ఇటీవల మృతి చెందగా, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా దివంగత పోచమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన ప్రశాంత్ కుమార్ రెడ్డి, కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మంచాల మండల బీఆర్ఎస్ నాయకులు పాల్గొని ఏర్పుల చంద్రయ్య కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేశారు



# రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు గారితో సమావేశమైన సైనిక సంక్షేమ శాఖ డైరెక్టర్ బ్రిగేడియర్ ఎన్. ఆర్. బాబు

హైదరాబాద్ ఆగష్టు 5 ప్రభాత సూర్యుడు ఈ సందర్భంగా బ్రిగేడియర్ ఎన్.ఆర్. బాబు గారు తెలంగాణ రాష్ట్రంలో మాజీ సైనికుల సంక్షేమం, ఉపాధి అవకాశాలు, పునరావాసం మరియు భద్రతా సేవల సమన్వయం కోసం "తెలంగాణ మాజీ సైనికుల కార్పొరేషన్" ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని ప్రధాన కార్యదర్శి గారి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు గారు సానుకూలంగా స్పందిస్తూ, ఇతర రాష్ట్రాలలో మాజీ సైనికుల కార్పొరేషన్లు ఎలా పనిచేస్తున్నాయి, వాటి నిర్మాణం, విధి విధానాలు, ఆర్థిక నమూనా మరియు అమలు విధానాలపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేసి సమగ్ర నివేదికతో ఫైల్ను ప్రభుత్వానికి పంపించాలని సూచించారు.అదేవిధంగా, తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి గారు చైర్మన్‌గా ఉన్న రాజ్య సైనిక బోర్డు సమావేశాన్ని త్వరలో నిర్వహించాల్సిన అవసరం ఉందని బ్రిగేడియర్ ఎన్.ఆర్. బాబు గారు ప్రధాన కార్యదర్శి గారి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై కూడా ప్రధాన కార్యదర్శి గారు స్పందిస్తూ, గౌరవ ముఖ్యమంత్రి గారి అనుమతి తీసుకుని ఆ సమావేశాన్ని తప్పకుండా నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మాజీ సైనికులు ఎదుర్కొంటున్న ఇళ్ల స్థలాల సమస్య, నివాస భద్రత, మరియు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో మాజీ సైనికులు, వీరనారులు మరియు అర్హులైన మాజీ సైనిక కుటుంబాలకు నిర్దిష్ట శాతం కేటాయింపులు చేయాల్సిన అవసరం గురించి కూడా వివరించారు. ఈ అంశాలపై తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు గారు సానుకూలంగా స్పందిస్తూ, ప్రభుత్వం మాజీ సైనికుల సమస్యలను సానుభూతితో పరిశీలించి సాధ్యమైన పరిష్కార చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఇంకా మాజీ సైనికులకు సంబంధించిన వివిధ సంక్షేమ, ఉపాధి, నివాస మరియు పరిపాలనా సమస్యలను కూడా ప్రధాన కార్యదర్శి గారి దృష్టికి తీసుకువెళ్లారు. వాటిపై సంబంధిత శాఖలతో సమన్వయం చేసి అవసరమైన చర్యలు తీసుకుని మాజీ సైనికులకు న్యాయం జరిగేలా చూస్తామని ప్రధాన కార్యదర్శి గారు పేర్కొన్నారు. మాజీ సైనికుల సంక్షేమం పట్ల తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో, బాధ్యతాయుతంగా మరియు సానుకూల దృక్పథంతో పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు. మాజీ సైనికుల సమస్యలను శ్రద్ధగా విని, సమయం కేటాయించి,
పలు అంశాలపై సానుకూలంగా స్పందించిన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు గారికి సైనిక సంక్షేమ శాఖ డైరెక్టర్ బ్రిగేడియర్ ఎన్.ఆర్. బాబు గారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

**– యువత సైబర్ మోసాలకు దూరంగా ఉండాలి:**
**సీఐ మహమ్మద్ మక్బూల్ జానీ**




ప్రభాత సూర్యుడు -- నాగోల్ సైబర్ నేరాల పట్ల ప్రజలు, ముఖ్యంగా యువత అప్రమత్తంగా ఉండాలని నాగోల్ సీఐ మహమ్మద్ మక్బూల్ జానీ సూచించారు. సైబర్ జాగ్రూకత దివస్ సందర్భంగా నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రేయాస్ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన సైబర్ అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు సైబర్ భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటీపీ, బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం పిన్, సీవీవీ వంటి గోప్య సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. సోషల్ మీడియా, ఆన్‌లైన్ షాపింగ్, పెట్టుబడులు, ఉద్యోగాల పేరుతో జరిగే మోసాలతో పాటు డిజిటల్ అరెస్ట్ పేరుతో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్కు ఫోన్ చేసి, ఞఎఎవతీఞతీఱఎవ.స్త్రశీఙ.ఱఅ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. సకాలంలో ఫిర్యాదు చేస్తే బాధితులకు న్యాయం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సి. ఉదయ్ కిరణ్, అధ్యాపకులు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ప్రజల్లో సైబర్ భద్రతపై అవగాహన పెంచేందుకు ఇటువంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని సీఐ మహమ్మద్ మక్బూల్ జానీ తెలిపారు.

# గోదావరి నదిలో డీసిల్టేషన్ ప్రభుత్వం విరమించుకోవాలి సిపిఎం

## మండల వ్యాప్తంగా గోదావరి నది ఒడ్డుకు కరకట్ట నిర్మించాలి
## రైతులకు ఎరువుల సప్లై పాత పద్ధతిలో చేపట్టాలి యాప్ లను రద్దు పరచాలి
## తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావుకు మెమోరాండం అందజేసిన సిపిఎం

ములుగు ఆగస్టు 5 ప్రభాత సూర్యుడు వెంకటాపురం మండలంలోని గోదావరి నదిలో సీతమ్మ సాగర్ ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ పేరుతో చిన్న సన్నకారు గిరిజన రైతాంగానికి నష్టం వాటిల్లే డీసిల్టేషన్ పూడికతీత రాష్ట్ర ప్రభుత్వం రద్దు పరచుకోవాలని, తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావుకు బుధవారం సిపిఎం పార్టీ బృందం మెమోరాండం అందజేశారు . ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి మాట్లాడుతూ ఎదిర, సూరవీడు, భోధాపురం, ఆలుబాక, గ్రామపంచాయతీ పరిధిలోని వివిధ గ్రామాలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు సంబంధించిన సీతమ్మ సాగర్ ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ నిల్వ సామర్థ్యం పెంచటానికి వెంకటాపురం మండలంలోని గోదావరి నదిలో సుమారు 15 కిలోమీటర్ల విస్తీర్ణంలో 4 ఎకరాలలో సుమారు ఐదు కోట్ల క్యూబిక్ మీటర్ల ఇసుకను తొలగించడానికి, ఇసుక మాఫియా, జిల్లా అధికారులు కుమ్మక్కై మండల రైతాంగానికి తీవ్ర నష్టం చేసేందుకు రంగం సిద్ధం చేశారని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు, గత నాలుగు సంవత్సరాలుగా ఆగిపోయిన సీతమ్మ సాగర్ ప్రాజెక్టు, 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న వెంకటాపురం మండలంలో డీసిల్టేషన్ ఎవరి ప్రయోజనం కోసమో ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు, ఒకవైపు సీతమ్మ సాగర్ ప్రాజెక్టు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టులో తదుపరి తీర్పు పెండింగ్ లో ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు, నాలుగు వేల కోట్లతో ప్రారంభం మించిన సీతమ్మ సాగర్ ప్రాజెక్టు 1600 కోట్ల పని మాత్రవే జరిగిందని, ఈ ఏడాది కూడా రాష్ట్ర బడ్జెట్లో కేవలం 330 కోట్లు మాత్రమే కేటాయించారని, ప్రాజెక్టు పనులే పూర్తికాకుండా ఈ డీసిల్టేషన్ ఇసుక మాఫియా ముఠాను బాగు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తుందని అన్నారు, డీసిల్టేషన్ వలన ఒకవైపు పర్యావరణం దెబ్బతింటుందని, మరోవైపు భూగర్భ జలాలు ఆరిపోయి వ్యవసాయానికి సాగునీరు ప్రజలకు తాగునీరు సమస్యలు కూడా మండలంలో తలెత్తే పరిస్థితులు ఎదురవుతాయని అన్నారు, ఇప్పటికే మండలంలోవేలాది లారీలు ఇసుక రవాణా ద్వారా గడిచిన నాలుగు సంవత్సరాలుగా ప్రజలు ప్రయాణం నరకయాతన అనుభవిస్తున్నారని ఇసుక లారీల వల్ల ఏర్పడిన గుంతల వల్ల అనేకమంది ప్రమాదాలకు గురై మరణించిన సంఘటన కూడా మండలంలో ఉ ఒదన్నారు కొద్దీ సంవత్సరాలుగా వస్తున్న తీవ్రమైన వరదలకు గోదావరి ఒడ్డు నుండే భూములు కోతకు గురవుతున్నాయని వందల సంఖ్యలో గోదావరి నదిలో భూములు కొట్టుకుపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో యాకన్న గూడెం గ్రామం నుండి సుడిబాక గ్రామం వరకు గోదావరి ఒడ్డుకు కరకట్టకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని, తద్వారా రైతాంగ జీవన ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని అభిప్రాయం వ్యక్తం చేశారు .రైతులకు ఎరువు బస్తాలు పాత పద్ధతులలో అందజేయాలని, యూరియా డిఎపి , ఇతర ఎరువు బస్తాలకు యాపులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు చిట్టెం ఆదినారాయణ, కాపుల వెంకటేశ్వర్లు, తోట నాగేశ్వరరావు, సాదనపల్లి దేవి, సోలం రంగయ్య, గొంది రమణయ్య తదితరులు పాల్గొన్నారు



# ఎరువులన్ని ఫెర్టిలైజర్ యాఫ్ తోనే అమ్మకాలు.

**పట్టాలు కాని రైతులకు ఎన్డీఎస్ క్రింద బుక్ చేసుకోవచ్చు -- ఏడీఏ కరుణశ్రీ**



ప్రభాత సూర్యుడ్యాప్తంగా ఒకే పాలసీ విధానంతో ఎరువుల క్రయ, విక్రయాలు జరగాలనే ఉద్దేశంతో కేంద్రం ప్రభుత్వం నూతనంగా ఫ్రేమ్ వర్క్ ఫర్ ఫెర్టిలైజర యాఫ్ నుతీసుక వచ్చిందని వైరా ఏడీఏ తుమ్మలపల్లి కరుణశ్రీ అన్నారు. బుధవారం కారేపల్లిలోని ఎరువుల దుకాణాలు, సోసైటీ సేల్ పాయింట్లను ఏడీఏ తనిఖీలు చేశారు. ఈసందర్బంగా రైతులనుద్దేశించి ఏడీఏ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్ర వ్యవసాయశాఖ రుపొందించిన ఫెర్టిలైజర్ బుకింగ్ యాఫ్ ద్వారా యూరియా అమ్మకాలనుసాగిస్తుండగా దాని విస్తృత పరచాలని ఉద్దేశంతో కేంద్రప్రభుత్వం దీనినిస్పూర్తిగా తీసుకోని దేశ వ్యాప్తంగా అమలు చేయటానికి నూతనంగా ఫ్రేమ్ వర్క్ ఫర్ ఫెర్టిలైజర్ సేల్ యాఫ్ ను తీసుకవచ్చిందన్నారు. 6వ తేది నుండి అన్ని ఎరువులు ఆదే యాఫ్ ద్వారా అమ్మకాలు సాగుతాయన్నారు. రైతులు ఈ యాప్ ను ఇన్ స్టాల్ చేసుకోని ఆధార్ కార్డు లేదా ఫార్మర్ ఐడీ ద్వారా లాగిన్ అవ్వాల్సి ఉంటుందన్నారు. భూమి ఉండి పట్టా కాని వారు, కౌలు దారులు, నాన్ డిజిటల్ సిగ్నేషర్(ఎన్డీఎస్) క్రింద పోన్ నెంబర్ తో లాగిన్ అవ్వాలన్నారు. యాప్ లోకి వెళ్లిన తర్వాత యాఫ్ లో ఉన్న రైతు భూమి వివరాలకు సంబంధించి పంట వివరాలు నమోదు చేయాల్సి ఉంటుదన్నారు. నాన్ డీఎస్ రైతులు భూమి సర్వే నెంబర్లు, భూ విస్తీరణం యాడ్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. దీని తర్వాత జీఎఫ్ఆర్ విధానంలో ఎరువులు నిర్ణయించటం జరుగుతుందన్నారు. దానికి మించి కావల్సినావారు ఎరువులమోతాదును పెంచుకోనికొనుగోలు చేయవచ్చన్నారు. దీని ద్వారా జనరేట్ అయిన బుకింగ్ ఐడి లేదా క్యూర్ ఆర్ కోడ్ తీసుకోని ఎరువుల దుకాణాలను సంప్రదించి కొనుగోలు చేసుకోవచ్చన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదువులో రాణించాలి - జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్.

ఖమ్మం ఆగస్టు 05 ప్రభాత సూర్యుడు. విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల శ్రేయస్సు, పరిశుభ్రమైన పాఠశాల వాతావరణం కల్పించడంలో ఉపాధ్యాయులు బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. బుధవారం ఖమ్మం కార్పోరేషన్ పరిధి రాజేంద్ర నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల నిర్వహణ, విద్యార్థుల హాజరు, మౌళిక సదుపాయాలు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి గదిని సందర్శించిన కలెక్టర్ విద్యార్థులతో ముచ్చటించి వారి చదువులు, భవిష్యత్ లక్ష్యాలు, అభిరుచుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు బోధిస్తున్న విధానం, విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలను పరిశీలిస్తూ నాణ్యమైన విద్య అందించేందుకు మరింత కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ప్రోత్సహించారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనీఫామ్స్ ప్రతి విద్యార్థికి అన్ని సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని చదువులో రాణించాలని అన్నారు. సమయాన్నీ వృదా చేయకుండా ఉన్న సమయాన్నీ వినియోగించుకుంటూ చదువుతో పాటు క్రీడలలో శ్రద్ధ కనబర్చి విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలవాలనే లక్ష్యంతో కృషి చేయాలని సూచించారు. జీవితంలో ఎదురయ్యే కష్టాలను ధైర్యంగా ఎదుర్కొని ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించే స్థాయికి ఎదగాలని కలెక్టర్ హితబోధ చేశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, విద్యా శాఖ సిబ్బంది, తదితరులు ఉన్నారు.





# ప్రపంచ తల్లిపాల వారోత్సవల్లో పాల్గొన్న సర్పంచ్ ఇర్ప మురళి



ములుగు ఆగస్టు 5ప్రభాత సూర్యుడు)వెంకటాపురం మండలంలోని సూరవీడు--4 అంగన్‌వాడీ కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. సీడీపీఓ ఆర్ ఇందిరమ్మ మాట్లాడుతూ, పుట్టిన గంటలోపే శిశువుకు తల్లిపాలు పట్టించడం అత్యంత అవసరమని, మొదటి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, అనంతరం వయస్సుకు తగిన అనుబంధ ఆహారంతో పాటు రెండేళ్లు లేదా అంతకంటే ఎక్కువ కాలం తల్లిపాలు కొనసాగించాలని వివరించారు. తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారాన్ని అందించడమే కాకుండా, రోగనిరోధక శక్తిని పెంచి అనేక వ్యాధుల నుండి రక్షిస్తాయని తెలిపారు. అలాగే తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లికి కూడా ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని, తల్లి--బిడ్డ మధ్య అనుబంధం మరింత బలపడుతుందని చెప్పారు. గ్రామ సర్పంచ్ ఇర్ప మురళి మాట్లాడుతూ, ప్రతి తల్లి తల్లిపాల ప్రాముఖ్యతను గుర్తించి, శిశువుకు తల్లిపాలు అందించేలా కుటుంబ సభ్యులు సహకరించాలని కోరారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తల్లిపాల ప్రోత్సాహం ఎంతో అవసరమని పేర్కొన్నారు. తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ, గర్భిణులు బాలింతలకు పలు సూచనలు అందించారు. పాల్గొన్న వారందరూ తల్లిపాల ప్రాముఖ్యతను గ్రామంలో ప్రతి కుటుంబానికి తెలియజేయాలని కోరారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం.

## ప్రతి వినతిపై బాధ్యతగా స్పందించి న్యాయం చేస్తాం మంత్రి సీతక్క

ములుగు ఆగస్టు 5 ప్రభాత సూర్యుడు)ప్రజలతో నేరుగా ముఖాముఖి అయ్యేందుకు, వారి సమస్యలను స్వయంగా తెలుసుకుని పరిష్కరించేందుకే గాంధీభవన్లో ''ప్రజలతో ముఖాముఖి'' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క అన్నారు. ప్రతి బుధవారం గాంధీభవన్‌లో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో మంత్రి పాల్గొని రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి నేరుగా వినతిపత్రాలు స్వీకరించారు. గత ప్రభుత్వంలో ప్రజలకు తమ సమస్యలను చెప్పుకునే అవకాశం కూడా లేకుండా పోయిందని, పాలకులు ప్రజలకు దూరంగా ఉండటంతో అనేక సమస్యలు పేరుకుపోయాయని విమర్శించారు. ప్రజల కష్టాలు, బాధలు, ఆశలు, ఆకాంక్షలు తెలుసుకోవాలంటే ప్రజల మధ్యకే వెళ్లాలని, అందుకే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రతి బుధవారం నిర్వహిస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలు అందజేసిన ప్రతి వినతిపత్రాన్ని మంత్రి సీతక్క క్షుణ్ణంగా పరిశీలించారు. సమస్యల స్వభావాన్ని తెలుసుకుంటూ సంబంధిత శాఖల అధికారులతో అక్కడికక్కడే ఫోన్‌లో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని, ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదని స్పష్టం చేశారు. సమస్యలను వినడమే కాకుండా వాటి పరిష్కారానికి స్పష్టమైన కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని అధికారులకు సూచించారు. ధరణి అమలులో జరిగిన అక్రమాల కారణంగా తమ భూములు ఇతరులు ఆక్రమించుకున్నారని, రాత్రికి రాత్రే పట్టాదారు పాస్ పుస్తకాల్లో మార్పులు జరిగాయని పలువురు బాధితులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. గత ప్రభుత్వ హయాంలో ఇళ్లు రాకపోయిన అర్హులైన కుటుంబాలు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరగా, పోలీసు నియామకాల్లో వయోపరిమితి పెంచాలని యువత విజ్ఞప్తి చేసింది. గత ప్రభుత్వ హయాంలో రాజకీయ కక్షలతో నమోదు చేసిన పోలీసు కేసులను ఎత్తివేయాలని పలువురు వినతిపత్రాలు సమర్పించారు. అటవీ శాఖ అధికారుల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, తమ హక్కులను పరిరక్షించాలని కోరుతూ పలువురు గిరిజనులు, అటవీ ప్రాంతాల ప్రజలు కూడా మంత్రి సీతక్కకు వినతిపత్రాలు అందజేశారు. గత ప్రభుత్వ హయాంలో అన్యాయానికి గురైన వివిధ వర్గాలకు న్యాయం చేయాలని పెద్ద సంఖ్యలో ప్రజలు కోరారు. ఈ అంశాలపై సానుకూలంగా స్పందించిన మంత్రి సంబంధిత శాఖల అధికారులతో వెంటనే ఫోన్‌లో మాట్లాడి చట్టబద్ధంగా సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆ తర్వాత మీడియాతో మంత్రి సీతక్క మాట్లాడుతూ..ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలుగా గత ప్రభుత్వం వదిలివెళ్లిన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వస్తోందని మంత్రి సీతక్క తెలిపారు. ప్రజలు ప్రజా ప్రభుత్వంపై ఉంచిన విశ్వాసంతోనే రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చి తమ వినతులను అందజేస్తున్నారని చెప్పారు. ప్రతి వినతిని బాధ్యతగా పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ప్రతి అర్జీపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులకు మంత్రి సీతక్క ఆదేశించారు.

ప్రజల సమస్యలను వినడమే కాకుండా వాటికి శాశ్వత పరిష్కారం చూపడం ప్రజా ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా ప్రతి అర్హుడికి న్యాయం జరిగే వరకు ప్రభుత్వం బాధ్యతగా పనిచేస్తుందని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.



# గాయపడిన యువకుడు చికిత్స పొందుతూ మృతి.

**మృతుని అవయవాలు దానం చేసిన కుటుంబం.**

సింగరేణి ఆగస్టు 5ప్రభాత సూర్యుడు సింగరేణి మండల పరిధిలోని ఎర్రబోడు గ్రామం మూలమలుపు వద్ద ఈ నెల 2న జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాదులో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పాయం సాయి(20) పొందుతూ బ్రెయిన్ డెడ్ తో బుధవారం మృతి చెందాడు. కారేపల్లి మండలం కోయగుంపుకు చెందిన పాయం సాయి, వజ్జా సురేష్ లు మోటర్ సైకిల్ పై కారేపల్లి క్రాస్ రోడ్డు నుండి ఇంటికి వస్తున్న క్రమంలో మోటార్ సైకిల్ కింద పడడంతో వజ్జా సురేష్ అక్కడికక్కడే మృతిచెందగా పాయం సాయి కి తీవ్ర గాయాలై కోమాలోకి వెళ్లాడు. అతని హైదరాబాద్ తరలించి చికిత్స నిర్వహిస్తుండగా బ్రెయిన్ డెడ్ అయింది. అవయవ దానంపై సొసైటీ మాజీ చైర్మన్ నాగేశ్వరరావు సాయి కుటుంబ సభ్యులను చైతన్యం చేయటంతో వారు తమ కుమారుడు అవయవదానంతో చిరంజీవిగా ఉంటాడని తలచి అవయవ దానం కు ఒప్పుకున్నారు. దీంతో స్టార్ హాస్పిటల్ యశోద హాస్పిటల్ ఉస్మానియా హాస్పిటల్ లోని పేషెంట్లకు అవయవాలను దానం చేశారు. ఈ సందర్భంగా పాయం కుటుంబ సభ్యులను పలువురు కొనియాడారు.



# సైబర్ మోసాల నివారణకు అప్రమత్తతే రక్షణ మనన్ భట్ ఐపీఎస్

**ఏటూరునాగారంలో సైబర్ సెక్యూరిటీపై అవగాహన కార్యక్రమం**

ములుగు ఆగస్టు 5 ప్రభాత సూర్యుడుఏటూరునాగారం, స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో, ఏటూరునాగారం పోలీసు శాఖ సహకారంతో సైబర్ సెక్యూరిటీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రేణుక అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఏటూరునాగారం అదనపు ఎస్పీ మనన్ భట్, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాలు, ఫోన్ కాల్స్, నకిలీ లింకులు, ఓటీపీ మోసాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాలను నిరోధించే మార్గాలు, సంబంధిత చట్టాలు, మోసాలకు గురైనప్పుడు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాల్సిన అవసరాన్ని వివరించారు. ముఖ్యంగా మొబైల్ ఫోన్ వినియోగంలో వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలను ఎవరికీ వెల్లడించకూడదని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ సూర్య ప్రకాష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ చి. వెంకటయ్య, డాక్టర్ డి. నవీన్, జ్యోతి, కనీస్ ఫాతిమా, సంపత్, జీవవేణి, రమేశ్, శ్రీధర్, భావన, భారతి, భాస్కర్, శ్రీకాంత్, పోలీసు సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రజలకు మోడీ, అమిత్‌షా క్షమాపణ చెప్పాలి.

**యువతపై లాఠీచార్జి, పెల్లెట్ల ప్రయోగం దారుణం..**
**క్షమిస్తున్నానని మోడీ అనడమంటే విద్యార్థులను అవమానించడమే...**
**ప్రశాంత్ కిషోర్ గెలుపు బీజేపీకి చెంపపెట్టు...**
**సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు**

హైదరాబాద్ ఆగష్టు 5ప్రభాత సూర్యుడువిద్యా, వైద్యరంగాలను ప్రజలకు ఉచితంగా అందించాలి : రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెసీసీజేపీ, ఇతర యువజన, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన చలో పార్లమెంట్ సందర్భంగా జెన్‌జీపై లాఠీలు ఝులిపించడం, పిల్లెట్లను ప్రయోగించడం దారుణమనీ, ఈ విషయంలో యువతకు, దేశ ప్రజలకు ప్రధాన మంత్రి మోడీ, హోంశాఖ మంత్రి అమిత్‌షా క్షమాపణలు చెప్పాలని సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ. రాఘవులు డిమాండ్ చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, కేంద్ర కమిటీ సభ్యులు టి.జ్యోతితో కలిసి రాఘవులు మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రజా సమస్యల మీద చర్చించేందుకు కాకుండా ప్రతిపక్ష పార్టీల ఎంపీలను చీల్చి గత సమావేశాల్లో వీగిపోయిన బిల్లులను ఆమోదించుకోవడానికి పార్లమెంట్ సమావేశాలు పెట్టినట్టు ఉందని విమర్శించారు. చలో పార్లమెంట్ సందర్భంగా జరిగిన ఘటనలపైనా, విద్యార్థులపై జరిగిన దాడులపైనా కనీసం చర్చించేందుకు అధికార ఎన్డీఏ కూటమి ముందుకు రాకపోవడం దారుణమని విమర్శించారు. విద్యార్థులపై దాడులకు పాల్పడింది ఎవరు? పెల్లెట్లు ప్రయోగించాల్సిన అవసరమేమి వచ్చింది? ఆ ఘటనకు ఆదేశాలు జారీ చేసిందెవరు? అనే దానిపై చర్చే లేదన్నారు. పార్లమెంట్ సమావేశాలకు రాకుండా అమిత్‌షా మొహం చాటేయడాన్ని తప్పుబట్టారు. జెన్‌జీ ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థులను క్షమిస్తున్నామని ప్రధాని మోడీ ప్రకటన చేయడం అంటే విద్యార్థుల పోరాటాన్ని అవమానించడమేనని స్పష్టం చేశారు. డీలిమిటేషన్ మహిళా బిల్లును కలిపి పెట్టినందుకే ప్రతిపక్షాలు వ్యతిరేకించాయన్నారు. కేవలం మహిళా బిల్లునే విడిగా ప్రవేశపెట్టేందుకు ముందుకు వస్తే అన్ని పక్షాలు మద్దతు తెలుపుతాయని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆగస్టు పదో తేదీన తలపెట్టిన జైల్‌భరోకు మద్దతిస్తున్నామనీ, ఆ నిరసనల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. బీహార్ ఉప ఎన్నికల్లో ప్రశాంత్ కిషోర్ గెలుపు బీజేపీకి చెంపపెట్టు అన్నారు. దేశంలోని యువతరం బీజేపీ విధానాలను వ్యతిరేకిస్తున్నదనీ, మతం, రాముని పేరుతో రాజకీయాలు ఎల్లకాలం సాగవని తెలిపారు. జెన్‌జీ పోరాటం రాజకీయంగా వినూత్న మార్పునకు సంకేతమనీ, ఇది లౌకిక శక్తులకు పెద్ద ఊరట అని కొనియాడారు.




# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో నాణ్యతతో పాటు వేగానికి ప్రాధాన్యత ఇవ్వాలి

**రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి. గౌతమ్**

వనపర్తి ఆగస్టు 5 ప్రభాత సూర్యుడుఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిమితులకు లోబడి, నాణ్యతా ప్రమాణాలతో వేగవంతంగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి. గౌతమ్ ఆదేశించారు. బుధవారం వనపర్తి జిల్లా వనపర్తి మండలం రాజపేట గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి మేనేజింగ్ డైరెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిపై ఎండి ఆరా తీయగా.. గ్రామంలో మంజూరైన 34 ఇందిరమ్మ ఇళ్లకు 34 ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభమైనట్లు, ఇండ్లు నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నట్లు హౌసింగ్ పీడీ వివరించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బిల్లులు ఆలస్యం కాకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఎక్కువ ఎత్తుతో కూడిన బేస్మెంట్ నిర్మించుకోవడం, పరిమితికి మించి స్లాబ్ సైజు పెంచుకోవడం వంటివి చేయవద్దని సూచించారు. అలా చేస్తే నిర్మాణ ఖర్చు భారీగా పెరుగుతుందని సూచించారు. కాబట్టి లబ్ధిదారులు పరిమితులకు లోబడే నిర్మాణం చేపట్టాలని తెలియజేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటిస్తూ, పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం లబ్ధిదారులు గంధం నాగమ్మతో పాటు మరో లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణాలను సందర్శించి, పరిశీలించి వారితో నేరుగా మాట్లాడారు. నిర్మాణ వ్యయం, ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం, నిర్మాణ పనుల పురోగతి తదితర అంశాలపై ఆరా తీశారు.





## హీరో కాదు..

# బ్రాండ్‌గా మారుతున్న కిరణ్ అబ్బవరం

ఆతని సినిమాల సంఖ్య కంటే ప్రాజెక్ట్ సెలెక్షన్ స్ట్రాటజీపై ఇండస్ట్రీలో ఎక్కువ డిస్కషన్ జరుగుతోంది. కిరణ్ అబ్బవరం కెరీర్‌ను గమనిస్తే ఇటీవల ఓ ఇంట్రెస్టింగ్ ట్రెండ్ కనిపిస్తోంది. ఆతని సినిమాల సంఖ్య కంటే ప్రాజెక్ట్ సెలెక్షన్ స్ట్రాటజీపై ఇండస్ట్రీలో ఎక్కువ డిస్కషన్ జరుగుతోంది. ముఖ్యంగా వరుసగా కొత్త డైరెక్టర్ లతో సినిమాలు చేయడం, అలాగే దర్శకత్వ బాధ్యతలను కెరీర్‌ను కేవలం హీరోగా బ్రాండ్‌గా తీర్చిదిద్దే ప్రయత్నం సాధారణంగా వరుస సక్సెస్‌ల సేఫ్ జోన్‌లోకి వెళ్లి, ఆల్రెడీ పేరు చేయడానికి ఆసక్తి చూపిస్తారు. కొత్త కథలు, కొత్త డైరెక్టర్లు, కొత్త వేస్తుండటం భిన్నమైన స్ట్రాటజీగా రిస్క్ అయినప్పటికీ, లాంగ్ టర్మ్ స్పష్టమైన ప్లాన్ ఉన్నట్టు సక్సెస్ తర్వాత స్వయం



ఒకేసారి సినిమా, వెబ్ సిరీస్, కూడా తీసుకోవడం ద్వారా తన కాకుండా ఒక క్రియేటివ్ చేస్తున్నట్టుగా కనిపిస్తోంది. తర్వాత చాలా మంది హీరోలు తెచ్చుకున్న డైరెక్టర్లతో వర్క్ కానీ కిరణ్ అబ్బవరం మాత్రం ఫార్మాట్ల వైపు అడుగులు మారింది. ఇది కమర్షియల్‌గా కెరీర్ బిల్డింగ్ పరంగా చూస్తే ఒక కనిపిస్తోంది. చెన్నై లవ్ స్టోరీ దర్శకత్వంలో సినిమా చేస్తున్న కిరణ్, తాజాగా మరో కొత్త డైరెక్టర్ కు అవకాశమిచ్చినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం ఆయన ఒకేసారి సినిమా షూటింగ్, వెబ్ సిరీస్ కమిట్‌మెంట్స్, అలాగే దర్శకత్వ పనులను బ్యాలెన్స్ చేస్తున్న తీరు కూడా గమనించదగ్గ అంశం. ఈ మల్టీటాస్కింగ్ విధానం కేవలం బిజీ షెడ్యూల్‌కు పరిమితం కాదు. థియేటర్ ఆడియన్స్ తో పాటూ ఓటీటీ ఆడియన్స్ ను కూడా చేరుకోవడం, క్రియేటివ్ కంట్రోల్ ను పెంచుకోవడం, ఫ్యూచర్ లో తన బ్రాండ్‌ను విస్తరించడం వంటి అంశాలు ఇందులో భాగంగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా కొత్త డైరెక్టర్లకు అవకాశాలు ఇవ్వడం కూడా మరో ఇంట్రెస్టింగ్ అంశం. ఇటీవల టాలీవుడ్‌లో చాలా మంది యంగ్ డైరెక్టర్లు కొత్త కథలతో ముందుకు వస్తున్నారు. అయితే వారికి గుర్తింపు ఉన్న హీరోల సపోర్ట్ లభిస్తేనే ఆ ప్రాజెక్టులు వేగంగా ముందుకు వెళ్లే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో కొత్త టాలెంట్‌తో పనిచేయడానికి కిరణ్ చూపిస్తున్న ఆసక్తి, ఇండస్ట్రీలో క్రియేటివ్ ఎకోసిస్టమ్‌ను బలోపేతం చేసే దిశగా కూడా చూడవచ్చు. అయితే ఈ స్ట్రాటజీలో ఛాలెంజెస్ కూడా తక్కువేమీ కాదు. కొత్త డైరెక్టర్లతో పని చేయడం అంటే స్క్రిప్ట్ డెవలప్‌మెంట్ నుంచి ఎగ్జిక్యూషన్ వరకు అనేక అనిశ్చితులు ఉంటాయి.

# టెన్త్ క్లాస్ లోనే ఇంటర్మీడియట్ వాళ్లని తన్నిన డైరెక్టర్!



వైవిధ్యమైన కథాంశాలతో, బోల్డ్ అండ్ రగ్గడ్ మేకింగ్‌తో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకులలో అజయ్ భూపతి వైవిధ్యమైన కథాంశాలతో, బోల్డ్ అండ్ రగ్గడ్ మేకింగ్‌తో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకులలో అజయ్ భూపతి . -ఆర్ఎక్స్ 100- చిత్రంతో టెర్రిఫిక్ డెబ్యూ ఇచ్చిన అజయ్ మొదటి సినిమాతోనే ఇండస్ట్రీ దృష్టిని తనవైపు తిప్పుకున్నారు. అటుపై మంగళవారం అంటూ మరో బోల్డ్ అటెంప్ట్ చేసి అంతకు మించి సంచలనం అయ్యారు. అజయ్ తెరపై ఎంతటి మాస్ .. ఇంటెన్స్ కంటెంట్‌ను చూపిస్తారో? నిజ జీవితంలోనూ ఆయన ప్రయాణం అంతే బోల్డ్‌గా.. అనేక ఆటుపోట్లతో సాగిందనే చెప్పాలి. దర్శకుడు అజయ్ భూపతి చిన్ననాటి రోజులు ..చదువుకునే కాలం ఎంతో రభసగా గడిచాయని తెలుస్తోంది. సాధారణంగా విద్యార్థులు ఎవరితోనైనా గొడవ పడాలంటే తమతో సమానమైన వారితోనే తలపడతారు. కానీ అజయ్ భూపతి మాత్రం తాను పదవ తరగతి చదువుతున్న సమయంలోనే ఏకంగా తనకంటే పెద్దవారైన ఇంటర్మీడియట్ విద్యార్థులతో గొడవకు దిగి చితకబాదినట్లు తాజాగా ఓ ఇంటర్వ్యూలో రివీల్ చేసారు. అప్పట్లో అజయ్ చదువుకే పరిమితం కాలేదు. ఎక్కడైనా అన్యాయం జరిగినా లేదా గొడవలు జరిగినా ముందుండే వారట. అలా వివాదాలు, గొడవలతోనే ఆయన తన జీవితంలో మొదటి 21 ఏళ్లను చాలా రెబల్ తరహాలో గడిపారు. అప్పట్లో ఆయన చేసిన అల్లరి, ఊరులో నడిపిన హంగామా చూసి అందరూ ఆయన భవిష్యత్తు ఎలా ఉంటుందో? అని ఆందోళన చెందేవారుట. అయితే జీవితం ఎప్పుడూ ఒకేలా ఉండదు కదా. ఒక నిర్దిష్ట వయసు వచ్చేసరికి అజయ్ ఆలోచనా విధానంలో పెను మార్పు వచ్చింది. తనలోని ఆవేశాన్ని, సృజనాత్మకతను సరైన దారిలో పెట్టాలని నిర్ణయించుకున్నారు. అలా చదువు పూర్తయిన తర్వాత సినిమాలపై ఉన్న మక్కువతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టడంతో అజయ్ జీవితంలో సరికొత్త అధ్యాయం ప్రారంభమైంది. సినీ రంగంలో ప్రవేశించిన కొత్తలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా అనేక కష్టాలను ఎదుర్కొని, రామ్ గోపాల్ వర్మ వద్ద శిష్యరికం చేస్తూ మట్నక్కవోని దీక్షతో పైకి వచ్చారు. గడచిన జీవితంలోని అనుభవాలను, మనుషుల భావోద్వేగాలను వెండితెరపై ఆవిష్కరించడంలో ఆయన సిద్ధహస్తులయ్యారు. అజయ్ భూపతి జీవితంలోని ఆ రెబల్ అప్రోచ్‌యే ఆయన సినిమాల్లోని రా అండ్ రస్టిక్ పాత్రల రూపకల్పనకు ప్రధాన కారణమని చెప్పొచ్చు. ఒకప్పుడు వివాదాలు.. గొడవలతో సాగిన కుర్రాడు ఇండస్ట్రీలో విజయవంతమైన దర్శకుడిగా ఎదగడం వెనుక ఎంతో పట్టుదల ఉంది. జీవితంలో ఎదురైన అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకుంటూ ముందుకు సాగితే ఏ రంగం లోనైనా రాణించవచ్చనడానికి అజయ్ భూపతి ప్రయాణం ఉదాహరణగా నిలుస్తోంది. ఇటీలే అజయ్ భూపతి దర్శకత్వం వహించిన -శ్రీనివాస మంగాపురం-రిలీజ్ అయిన సంగతి తెలిసిందే. ఈ చిత్రంతో కృష్ణమనవుడు జయకృష్ణ హీరోగా పరిచయం అయ్యాడు.

# ఉలకడు..పలకడని ఆ లెజెండ్ ని దేవుడ్ని చేసేసారు!

తెలుగు చలన చిత్ర పరిశ్రమలో నటనతో, వ్యక్తిత్వంతో చెరగని ముద్ర వేసిన దిగ్గజ నటులలో సూపర్‌స్టార్ కృష్ణ ఒకరు. తెలుగు చలన చిత్ర పరిశ్రమలో నటనతో, వ్యక్తిత్వంతో చెరగని ముద్ర వేసిన దిగ్గజ నటులలో సూపర్‌స్టార్ కృష్ణ ఒకరు. తెరపై ఆయన దూకుడు, సాహసాలు ఎంతటి సంచలనం సృష్టించాయో? ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అయితే వెండితెరకు పూర్తిగా భిన్నంగా కృష్ణ నిజ జీవితం.. ముఖ్యంగా విద్యార్థి దశ ఎంత నిరాడంబరంగా సాగిందనే విషయాలపై తోటి నటుడు మురళీ మోహన్ కొన్ని ఆసక్తికరమైన జ్ఞాపకాలను పంచుకున్నారు. కృష్ణ తో తన ఉన్న రోజులు ..కాలేజీ అనుభవాలను గుర్తుచేసుకుంటూ పలు ఆసక్తికర విషయాలను వెల్లడించారు. గ్లోబల్ రేంజ్ కోసం నెక్స్ట్ లెవెల్ ప్లాన్!



కాలేజీ రోజుల్లో కృష్ణ ప్రశాంతంగా, ఎవరితోనూ ఎక్కువగా మాట్లాడకుండా చాలా కామ్ గోయింగ్‌గా ఉండేవారని తెలిపారు. అప్పట్లో కాలేజీ అంటేనే కుర్రాళ్ల అల్లరి, హంగామా ఎక్కువగా ఉండేది. కానీ కృష్ణ మాత్రం ఆ తరహా పనులకు పూర్తిగా దూరంగా ఉండేవారన్నారు. కాలేజీకి రావడమే పనిగా పెట్టుకున్న కృష్ణ, క్లాసులు ముగియగానే నేరుగా ఇంటికి వెళ్లిపోవడం ఆయన దినచర్యగా ఉండేది. తోటి విద్యార్థుల లాగా ఎలాంటి అల్లరి పనులు చేయడం, ఎవరినైనా ఏడిపించడం వంటి సరదాలకు కూడా ఆయన దూరంగా ఉండేవారు. ఎంతసేపూ చదువుపై, తన లక్ష్యాలపైనే ఆయన దృష్టి కేంద్రీకరించేవారని సహచరులు గుర్తు చేసుకుంటూ ఉండేవారు. ఆయనలో నిశ్శబ్ద స్వభావాన్నే చూసి తోటి స్నేహితులు ..సహచరులు సరదాగా ఉలకడు.. పలకడు అని పిలిచేవారుట. ఎవరైనా మాట్లాడించినా నవ్వుతూ ఊరుకోవడం తప్ప పెద్దగా మాట్లాడేవారు కాదట. అలా అందరిలోనూ ఎంతో సైలెంట్‌గా ఉండే కృష్ణ తీరును చూసి కాలేజీ రోజుల్లోనే స్నేహితులు ఆశ్చర్యపోయి ఆయనకు ముద్దుగా దేవుడు అనే బిరుదు కూడా పెట్టేశారన్నారు. ఎలాంటి హంగు ఆర్భాటాలు లేకుండా నిబద్ధతతో కూడిన ఆనాటి వ్యక్తిత్వమే కృష్ణను భవిష్యత్తులో టాలీవుడ్ పరిశ్రమకు నిజమైన లెజెండ్‌గా నిలబెట్టిందని చెప్పొచ్చు. కాలేజీ రోజుల్లో..వ్యక్తిగత జీవితంలో ముఖంపై చిరునవ్వుతో ఎవరికీ హాని చేయకుండా జీవించిన ఆ సుగుణాలే ఆయన్ని ఇండస్ట్రీలో కోట్లాది మంది అభిమానుల హృదయాల్లో దేవుడిలా కొలువుండేలా చేశాయి. వెండితెరపై సూపర్‌స్టార్‌గా వెలిగిపోయిన కృష్ణ గత కాలపు జ్ఞాపకాలు అభిమానులను ఎంతగానో ఆకట్టుకుం టున్నాయి. ఇండస్ట్రీలో ఎంత పెద్ద స్టార్‌డమ్ సంపాదించుకున్నప్పటికీ వ్యక్తిగతంగా ఆయన ఎప్పుడూ తన ఒదిగి ఉండే స్వభావాన్ని మార్చుకోలేదని ఈ ఉదంతం మరోసారి నిరూపిస్తోంది.

కృష్ణ సినిమాల్లోకి రావడానికి మొదటి కారకులు ఏఎన్నార్ అయితే తర్వాత ఎన్టీఆర్ కీలక పాత్ర పోషించారు. ఎన్టీఆర్ సినిమాలంటే కృష్ణ ఎంతో అభిమానించేవారు. వాస్తవానికి కృష్ణకు సినిమాలంటే తొలుత ఆసక్తి ఉండేది కాదు. ఆ సమయంలో అందంగా ఉంటావ్? సినిమాల్లో ట్రై చేయండని కొంత మంది ఇచ్చిన సలహాతో ఆలోచన కలిగింది. ఆ సమయంలోనే ఏఎన్ఆర్ ను చూసి తాను పెద్ద స్టార్ అవ్వాలని నిర్ణయించుకున్నారు

# బ్రదర్స్ కి హ్యాండిచ్చిన లోకేష్ కనగరాజ్!



ప్రస్తుతం దక్షిణాది సినిమా దగ్గర ఉన్నటువంటి టాప్ మోస్ట్ దర్శకుల్లో కోలీవుడ్ స్టార్ దర్శకుడు లోకేష్ కనగరాజ్ కూడా ఒకరు. అయితే లోకేష్ దర్శకునిగానే కాకుండా హీరోగా కూడా సినిమాలు చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే తాను నటుడుగా కంటే దర్శకునిగా చేయనున్న సినిమాలు కోసమే ఆడియెన్స్ ఎక్కువ ఎదురు చూస్తున్నారు. కానీ లోకేష్ లైనప్ లో ఉన్న చిత్రాల్లో ఇద్దరు హీరో బ్రదర్స్ తో క్రేజీ ప్రాజెక్ట్ లు అయోమయంలో పడ్డాయి. అవే సూర్యతో 'రోలెక్స్', కార్తీతో 'ఖైదీ 2'. రెండూ తన సినిమాటిక్ యూనివర్స్ లో చిత్రాలే. అయితే ఈ సినిమాలు ఎప్పుడు మొదలవుతాయి అనే ప్రశ్నకి కార్తీ, సూర్య ఇద్దరి దగ్గరా సమాధానం లేదు. పైగా లోకేష్ నుంచి కూడా వీటికి అనుకూల సమాధానాలు లేవు. పైగా ఇప్పుడు అల్లు అర్జున్ తో సినిమా నెక్స్ట్ విక్రమ్ 2 లు లైన్ లో పెట్టుకున్నాడు. దీనితో ఆ ఇద్దరు అన్నాతమ్ముళ్ళతో సినిమాలు ఎప్పుడు అనేది మిలియన్ డాలర్ ప్రశ్న గానే మిగిలిపోయింది. సో ఈ సినిమాలు ఎప్పుడు మొదలవుతాయో చూడాలి.

# మంచు మనోజ్ ఎంటర్టైనర్ లో 'జయం' రవి వెరీ స్పెషల్ రోల్?




రీసెంట్ గా మిరాయ్ సినిమాతో నటుడిగా సాలిడ్ కంబ్యాక్ ఇచ్చిన మంచు వారి హీరో మంచు మనోజ్ ఫామ్ లోకి వచ్చిన సంగతి తెలిసిందే. దీనితో హీరోగా చేస్తున్న పలు సినిమాలపై కూడా మంచి బజ్ నెలకొంది. ఇలా తాను చేస్తున్న క్రేజీ ప్రాజెక్ట్ లలో యాక్షన్ ప్రాజెక్ట్ డేవిడ్ రెడ్డి, దీనికి పూర్తిగా భిన్నంగా చేస్తున్న ఎంటర్టైనర్ చిత్రం 'వడ్డీ కాసుల వాడ' కూడా ఒకటి. దర్శకుడు తేజ్ ఉప్పలపాటి తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో కోలీవుడ్ ప్రముఖ నటుడు జయం రవి ఓ స్పెషల్ రోల్ చేస్తున్నట్టుగా ఇపుడు తెలుస్తుంది.

అది కూడా జయం రవి ఇందులో సాక్ష్యాత్తు శ్రీ వెంకటేశ్వర స్వామి అవతారంలో కనిపించనున్నట్టుగా కన్ఫర్మ్ అయ్యింది. దీనిపై అధికారిక ప్రకటన కూడా త్వరలోనే రానున్నట్టు టాక్. ఇది గాని నిజం అయితే సినిమాకి మంచి బూస్టప్ అని చెప్పొచ్చు. ఇక ఈ చిత్రానికి ఏకే ఎంటర్టైన్మెంట్స్ నిర్మాణం వహిస్తుండగా త్వరలోనే రిలీజ్ డేట్ ప్రకటించనున్నారు.

# మహేష్ బాబు బర్త్‌డే వేడుకలు స్టార్ట్.. రీ-రిలీజ్‌కు సిద్ధమైన 'దూకుడు'

సూపర్ స్టార్ మహేష్ బాబు అభిమానులకు ఆగస్టు 9 అంటే ఒక అతిపెద్ద పండుగ రోజు. సూపర్ స్టార్ మహేష్ బాబు అభిమానులకు ఆగస్టు 9 అంటే ఒక అతిపెద్ద పండుగ రోజు. ఈ ఏడాది ఆయన పుట్టినరోజు సందర్భంగా ఫ్యాన్స్‌కి డబుల్ ట్రీట్ ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. ఒకవైపు కెరీర్‌లోనే మైలురాయిగా నిలిచిన ఐకానిక్ సినిమా 'దూకుడు' 4ఖ వెర్షన్ రీ-రిలీజ్‌తో థియేటర్లలో రచ్చ చేయడానికి వస్తుంటే, మరోవైపు ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తున్న రాజమౌళి ప్రాజెక్ట్ నుంచి రాబోయే భారీ అప్‌డేట్ టాలీవుడ్‌లో వేడిని పెంచుతోంది. మళ్ళీ మొదలైన 'దూకుడు' హంగామా: శ్రీను వైట్ల దర్శకత్వంలో వచ్చిన 'దూకుడు' సినిమా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సంచలనాలు సృష్టించిందో మనందరికీ తెలిసిందే. కామెడీ, యాక్షన్, డైలాగ్ డెలివరీతో మహేష్ బాబు థియేటర్లను ఊపేశారు. ఇప్పుడు అదే మ్యాజిక్‌ను మళ్ళీ వెండితెరపై చూసేందుకు ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఆగస్టు 9న ప్రపంచవ్యాప్తంగా 4ఖ క్వాలిటీతో, మైండ్ బ్లోయింగ్ సౌండ్ సిస్టమ్‌తో ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా రీ-రిలీజ్ చేస్తున్నారు. అడ్వాన్స్ బుకింగ్స్‌లో సరికొత్త రికార్డులు: రీ-రిలీజ్ ట్రైలర్ బయటకు వచ్చినప్పటి నుంచే సోషల్ మీడియాలో డీహెచ్ఎఫ్ఎమ్ హంగామా మొదలైపోయింది. ఇప్పటికే టికెట్ బుకింగ్స్ ఓపెన్ అవ్వగా, అనేక ప్రాంతాల్లో నిమిషాల వ్యవధిలోనే షోలు హౌస్‌ఫుల్ అయిపోతున్నాయి. పాత జ్ఞాపకాలను మళ్ళీ గుర్తుచేసుకుంటూ థియేటర్లలో రచ్చ చేయడానికి ఫ్యాన్స్ సిద్ధమైపోయారు. అప్పట్లో ఓ సెన్సేషన్ : 2011లో విడుదలైన 'దూకుడు' చిత్రం మహేష్ బాబు కెరీర్‌లోనే అతిపెద్ద రికార్డులను తిరగరాసిన ఘన విజయాన్ని సాధించింది. శ్రీను వైట్ల దర్శకత్వంలో, 14 రీల్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించిన ఈ చిత్రంలో సమంత కథానాయికగా నటించగా, ఎస్. థమన్ అందించిన పాటలు మరియు బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లాయి. ఇక ప్రకాష్ రాజ్, సోనూ సూద్, బ్రహ్మానందం, ఎం.ఎస్. నారాయణల కామెడీ ట్రాక్స్, మహేష్ బాబు స్టైలిష్ టైమింగ్ ఈ చిత్ర విజయానికి ప్రధాన బలాలుగా నిలిచాయి. బాక్సాఫీస్ వద్ద రికార్డుల సునామీ సృష్టించిన ఈ సినిమా నేటికీ బుల్లితెరపై, ఓటీటీలో విశేష ఆదరణ పొందుతూనే ఉంది. రాజమౌళి సినిమా అప్‌డేట్‌తో రెట్టింపు ఉత్సాహం: కేవలం రీ-రిలీజ్ మాత్రమే కాకుండా, ఈ పుట్టినరోజుకు మరో ప్రత్యేకత ఉంది. ఇక ఇండియన్ సినిమా గర్వించదగ్గ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళితో మహేష్ బాబు చేయబోయే భారీ యాక్షన్ అడ్వెంచర్ ప్రాజెక్ట్ 'వారణాసి' నుంచి క్రేజీ అప్‌డేట్ రాబోతోంది. అంతర్జాతీయ స్థాయిలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. అభిమానులకు అసలైన సినీ మహోత్సవం: పాత బ్లాక్‌బస్టర్ హిట్ థియేటర్లలో ఇచ్చే జోష్, అలాగే రాబోయే గ్లోబల్ ప్రాజెక్ట్ ఇచ్చే కిక్ రెండూ కలిసి ఈసారి మహేష్ బాబు 51 వ బర్త్‌డేను ఒక రేంజ్‌కి తీసుకెళ్లబోతున్నాయి.



Published & Owned by CHERUKU UPENDAR on behalf of HAMSA PUBLICATIONS,Pulblished at H.No:7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR,ABDULLAPURMET MANDAL,Hayanthnagar,Rangareddy District/Hyderabad City,Telangana-Pin:501505. Printed by RATNA GRAPHICS at H.No.2-3-703/7,Tirumala Nagar Colony,Police Lane,Amberpet, Hyderabad-500 013 Telangana.Editor: CHERUKU UPENDAR E-mail:prabhathasuryudueditor@gmail.com PRGI Reg No:TGTEL/25/A0555